# 8 తీసివేతలు (స్థానమార్పిడి)



## 1. నోట్లు, నాణాలు చూడండి. 45-27 ఎంతో చెప్పండి?

లత రు.45 తీసుకొని దుకాణానికి వెళ్లింది. రు.27 లకు సరుకులు కొన్నది. దుకాణదారుడికి రు.45 లు ఇచ్చింది. అతను రు.8లు వెనక్కి ఇచ్చాడు. దుకాణదారుడు సరిగా ఇచ్చాడా? అని లతకు అనుమానం వచ్చింది. ఇలా లెక్క చేసి చూసింది. మీరూ పరిశీలించండి.



| ప | ఒ |
|---|---|
| 4 | 5 |
| - 2 | 7 |
| | |




5 ఒకట్లు నుండి
7 ఒకట్లు తీసి
ఇవ్వలేం!
ఎలా?

| ప | ఒ |
|---|---|
| 4 | 5 |
| - 2 | 7 |
| | |



ఒక పదిని ఒకట్లుగా
మార్చితే సరి!
1 పది అంటే
10 ఒకట్లు కదా!



పై విధంగా నోట్లు, నాణాల ద్వారా స్థాన మార్పిడి తీసివేతలను అవగాహన కల్పించండి.



© SCERT not to be republished

| ప | ఒ |
|---|---|
| 4 | 5 |
| - 2 | 7 |
| | |



4 పదులలో 1 పదిని, ఒకట్లుగా మార్చగా 3 పదులు మిగిలాయి. ఇప్పుడు 10 ఒకట్లు, 5 ఒకట్లు కలిపిన 15 ఒకట్లు అవుతాయి.

| ప | ఒ |
|---|---|
| 4 | 5 |
| - 2 | 7 |
| | |




45లో నుండి 27 అనగా 2 పదులు 7 ఒకట్లు తీసివేస్తే

| ప | ఒ |
|---|---|
| 4 | 5 |
| - 2 | 7 |
| 1 | 8 |



1 పది, 8 ఒకట్లు మిగిలాయి. అంటే 18 మిగిలింది.

 పై విధంగా నోట్లు, నాణాల ద్వారా స్థాన మార్పిడి తీసివేతలను అవగాహన కల్పించండి.

© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

ఇలా కూడా చేయవచ్చు.

* 4 పదుల నుండి 1 పదిని ఒకట్లుగా మార్చడంవల్ల 3 పదులు మిగిలాయి.

* 3 పదులు – 2 పదులు = 1 పది.


| ప | ఒ |
|---|---|
| 4 | 5 |
| – 2 | 7 |
| 1 | 8 |

* 5 ఒకట్లు 7 ఒకట్లకన్నా చిన్నది

* 4 పదులలో 1 పదిని ఒకట్లుగా మారిస్తే 15 ఒకట్లు అవుతాయి.

* 15 ఒకట్లు – 7 ఒకట్లు = 8 ఒకట్లు

లేదా





| ప | ఒ |
|---|---|
| 3 | 15 |
| 4 | 5 |
| – 2 | 7 |
| 1 | 8 |

1 పది = 10 ఒకట్లు




© SCERT not to be republished



పై విధంగా నోట్లు, నాణాల ద్వారా, పదులు, ఒకట్లను లెక్కింపజేస్తూ స్థాన మార్పిడి తీసివేతలను అవగాహన కల్పించండి.

**2. కింది సంఖ్యల క్రమాన్ని చూడండి. ఏమి గమనించారో చెప్పండి?**

50, 45, 40, ______, ______, ______



| 50 | 45 | 40 | | | |
|---|---|---|---|---|---|

పై చుక్కలను పరిశీలించగా వరసగా 5 చుక్కల చొప్పున తగ్గుతున్నాయి.

కావున 50, 45, 40, 35, 30, 25

పైలాగే కింది వాటని చేయండి.

50, 48, 46, ______, ______, ______


80, 75, 70, ______, ______, ______

**3. ఆట ఆడండి.**

- ★ ఈ ఆటను ఇద్దరు ఆడండి.
- ★ 0 నుండి 5 వరకు అంకెలు గల పాచిక ఒకటి 4 నుండి 9 వరకు అంకెలు గల పాచిక మరొకటి తీసుకోండి.
- ★ రెండు పాచికలను కలిపి ఒకేసారి వేయండి.
- ★ పాచికలపై పడిన అంకెలతో ఏర్పడే రెండంకెల సంఖ్యలను రెండింటిని వ్రాయండి.
  ఉదా:- పాచికలపై పడిన అంకెలు 4, 5.
  వాటితో ఏర్పడిన సంఖ్యలు - 45, 54
- ★ ఆ సంఖ్యలలో పెద్దసంఖ్య నుండి చిన్నసంఖ్యను తీసివేయండి.
  ఉదా:- 54 - 45 = 09
- ★ ఇలా రెండో విద్యార్థి కూడా పాచికలను వేసి తేడాను చెప్పమనండి.
- ★ తేడా ఎవరిది ఎక్కువగా ఉంటే వారికి ఒక పాయింట్.
- ★ ఇలా ఇద్దరు ఐదేసి సార్లు ఆడాలి.
- ★ ఎక్కువ పాయింట్లు వచ్చిన వారు గెలిచినట్లు.



© SCERT not to be republished



**వరుస సంఖ్యల మధ్య తేడాను గుర్తింపజేయండి. క్రమంలో తరువాత సంఖ్యలను రాయించండి. అలాగే ఆటను పై సూచనల ఆధారంగా ఆడించండి.**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ



## అభ్యాసకృత్యాలు

**1. కింది తీసివేతలను చేయండి.**

| | | | |
|---|---|---|---|
| (అ) 3 4<br>−1 8 | (ఆ) 8 2<br>−5 7 | (ఇ) 6 4<br>− 9 | (ఈ) 9 2<br>−4 6 |
| (ఉ) 4 8<br>−3 9 | (ఊ) 6 5<br>−4 8 | (ఎ) 7 6<br>− 8 | (ఏ) 5 0<br>−2 8 |
| (ఐ) 6 0<br>−4 2 | (ఒ) 7 0<br>− 9 | (ఓ) 9 1<br>−2 3 | (ఔ) 6 4<br>−2 5 |

**2. తీసివేతలు చేయండి.**

(అ) 75 − 29 = (ఆ) 87 − 58 = (ఇ) 83 − 59 = (ఈ) 61 − 25 =


(ఉ) 84 − 39 = (ఊ) 73 − 26 = (ఎ) 62 − 38 = (ఏ) 55 − 27 =

**3. కింది పట్టికలోని ఏ రెండు సంఖ్యల తేడా "25" వస్తుందో ఆ తీసివేత లెక్కలు రాయండి.**

| | | |
|---|---|---|
| (50) | 49 | 5 |
| 40 | 15 | 30 |
| 24 | 10 | (25) |

ఉదా: 50 − 25 = 25

© SCERT not to be republished



**అభ్యాస కృత్యాలు 1 నుండి 7 వరకు పిల్లలు సొంతంగా చేయడానికి సూచనలు అవగాహనపరచండి.**

**4. తీసివేతలు చేయండి. జవాబు వేరుగా ఉన్న దానిని "✓" తో గుర్తించండి.**

| | | | | |
|---|---|---|---|---|
| ఉదా:- | 32 – 18; | 30 – 16; | 54 – 40; | 84 ✓– 54 |
| (అ) | 76 – 29; | 50 – 15; | 68 – 33; | 71 – 36 |
| (ఆ) | 55 – 35; | 60 – 40; | 36 – 16; | 68 – 58 |

**5. మాధవి చేసిన తీసివేతలు చూడండి. తప్పులు ఉంటే సరిచేసి (      ) లో రాయండి.**

| అ) | ఆ) | ఇ) | ఈ) | ఉ) |
|---|---|---|---|---|
| 5 4 | 6 8 | 3 0 | 7 6 | 8 4 |
| -3 8 | -2 9 | -1 4 | -5 8 | -7 9 |
| 2 4 | 4 9 | 2 4 | 1 8 | 10 5 |
| (      ) | (      ) | (      ) | (      ) | (      ) |

**6. కింది తీసివేతలు చేయండి. తేడా ఏయే సంఖ్యల మధ్య ఉంటాయో '✓' చే సూచించండి.**


| | | 30 — 40 | 40 — 50 | 50 — 60 | 60 — 70 |
|---|---|---|---|---|---|
| ఉదా:- | 76– 28 | | ✓ | | |
| | 50 – 19 | | | | |
| | 82 – 23 | | | | |
| | 73 – 15 | | | | |
| | 64 – 17 | | | | |

**7. వరుసలో తరువాత వచ్చే సంఖ్యలు రాయండి.**

(అ) 60, 50, 40,______, ______, ______

(ఆ) 85, 80, 75,______, ______, ______

(ఇ) 54, 45, 36,______, ______, ______



**సూచనలకు అనుగుణంగా పై అభ్యాసాలను పిల్లలు సొంతంగా చేసేలా అవగాహన కల్పించండి.**

© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ